NOTICE IS HEREBY GIVEN THAT the Twentieth Annual General Meeting (AGM) of the Members of the Company is scheduled to be held on Friday, September 25, 2026, at 11:00 a.m. (IST) through Video Conferencing ("VC") without the physical presence of the members at the common venue. The Government of India, the Ministry of Corporate Affairs ("MCA") issued Circular No. 14/2020 dated April 08, 2020, Circular No.17/2020 dated April 13, 2020 issued by the Ministry of Corporate Affairs followed by Circular No. 20/2020 dated May 05, 2020 and latest General Circular No. 3/2025 dated September 22, 2025 ("MCA Circulars") and Circular No. SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2024/133 dated October 3, 2024 issued by the Securities and Exchange Board of India (SEBI) ("Circulars"), have permitted the holding of AGM through VC/OAVM, without the physical presence of the Members at the common venue. In compliance with these Circulars and the relevant provisions of the Companies Act, 2013 and SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the AGM of the Members of the Company will be held through VC.

In Compliance with the aforesaid circulars issued by MCA and SEBI, electronic copies of the Notice of AGM and the Annual Report for the Financial Year 2025-26 will be sent to all the members whose email IDs are registered with the Company / Depository Participant(s). The Notice of AGM will also be available on the website of the Company at www.eris.co.in and on the websites of the Stock Exchanges i.e. BSE Limited at www.bseindia.com and National Stock Exchange of India Limited at www.nseindia.com respectively and on the website of MUFG Intime India Private Limited ("MIIPL") at https://instavote.linkintime.co.in being the agency appointed by the Company for providing e-voting and VC facility for the AGM.

The Company is providing a remote e-voting facility ("remote e-voting") to all its members to cast their votes on all resolutions as set out in the Notice of AGM. Additionally, the Company is providing the facility of voting through an e-voting system during the AGM ("e-voting"). Detailed procedure for remote e-voting/e-voting is provided in the Notice of AGM.

The instruction for joining the AGM are provided in the Notice of the AGM. Members are requested to carefully read all the instructions detailed in the Notice of the AGM and in particular, instructions for joining the AGM, Manner of casting vote through remote e-voting or e-voting during AGM.

Manner of registering e-mail id:

1. Members holding shares in electronic/demat form, please update your email address with your depository participants. However, Members may temporarily register the same with the Company's Registrar and Share Transfer Agent i.e. M/s. MUFG Intime India Private Limited at https://web.in.mpms.mufg.com/EmailReg/Email_Register.html on their website https://in.mpms.mufg.com/ in the Investor Services tab by providing details such as Name, DP ID, Client ID, PAN, mobile number and e-mail address.
2. Members holding shares in physical form and who have not registered their email address may register the same with the Company's Registrar and Share Transfer Agent i.e. M/s. Link Intime India Private Limited at https://web.in.mpms.mufg.com/EmailReg/Email_Register.html on their website https://in.mpms.mufg.com/ in the Investor Services tab by providing details such as Name, Folio number, Certificate number, PAN, mobile number and email address and also upload the image of share certificate in PDF or JPEG format (upto 1 MB).

On submission of the above member detail, One Time Password (OTP) will be received by the Member which needs to be entered in the link for verification.

The 20th AGM Notice will be sent to the shareholders holding shares as on the cut-off date for the dispatch in accordance with the applicable laws on their registered e-mail addresses in due course.

In case shareholders/ members have any queries regarding login/ e-voting, they may send an email to instameet@in.mpms.mufg.co.in or contact on: - Tel: 022-49186175.

For Eris Lifesciences Limite
Milind Talegaonkar
Company Secretary
& Compliance Officer
Mem. No. A26493

Date: 02 September 2026
Place: Ahmedabad

VRL

VRL LOGISTICS LIMITED

Regd. Office: RS NO. 351/1, Varur, post: Chabbi, Taluk - Hubballi, District - Dharwad, Hubballi – 581 207
(18th KM, NH- 4, Bengaluru Road, Varur, Hubballi (Karnataka) – 581 207)
Corporate Office: Giriraj Annexe, Circuit House Road, Hubballi - 590 029,
Tel: 0836 2237607, **Fax:** 0836 2237614, **E-mail:** investors@vrllogistics.com
CIN: L60210KA1983PLC005247, **Website:** www.vrlgroup.in

POSTAL BALLOT NOTICE

Notice is hereby given that pursuant to Section 108 and 110 of the Companies Act, 2013 read with the Companies (Management and Administration) Rules 2014, the Company has on Tuesday, September 1, 2026 completed the dispatch of Postal Ballot Notice along with Explanatory statement under Section 102 of the Companies Act, 2013 and Postal Ballot Form to all members whose names appear in the Register of Members / Depository records as on Saturday, August 29, 2026. The Postal Ballot Notices are sent (a) through electronic mail to the members whose email IDs are registered in the records of depository participants and (b) through physical mode alongwith a self-addressed Postage Pre-Paid (PPP) to those members whose email ID(s) are not registered with the Depository Participants (DP). The Postal Ballot Notice is being sent for ***seeking an approval of members by Postal Ballot including voting by electronic means for Buyback of Equity Shares of the Company*** more fully described in the Postal Ballot Notice dated August 28, 2026.

The Company has engaged the services of KFin Technologies Limited ("KFin") for the purpose of providing e-voting facility to all its members. Members are requested to note that the voting, both through postal ballot and electronic mode shall commence from Friday, September 4, 2026 at 09.00 AM (IST) and shall end on Saturday, October 3, 2026 at 5.00 PM (IST) and members are requested to note that the facility for e-voting shall be blocked thereafter.

The Board of Directors of the Company has appointed Mr. Akshay S. Pachlag, Practicing Company Secretary (CP No. 11710) as the Scrutinizer for conducting the Postal Ballot /e-voting process in a fair and transparent manner. The member(s) are requested to note that the duly completed and signed Postal Ballot Form should reach the Scrutinizer not later than Saturday, October 3, 2026 at 5.00 PM (IST). Postal Ballot forms received after the closing hours will not be considered as valid.

Members whose names appear in the Register of Members / Depository records as on Saturday, August 29, 2026, being the cut-off date, will be considered for the purpose of voting. A person who is not a member as on that date should treat this Notice for informational purposes only.

In case non-receipt of Postal Ballot Form, members may either send an email to investors@vrllogistics.com or may apply to KFin Technologies Ltd, the Registrar and Transfer Agent of the Company and obtain a duplicate Postal Ballot Form. Members can also download the Postal Ballot Notice along with Postal Ballot Form from the website of the Company viz. www.vrlgroup.in and the same is also available on the website of KFin at www.evoting.kfintech.com.

Members can opt for only one mode of voting i.e. either by Physical Ballot or by E-Voting. If you opt for E-Voting, then please do not vote by Physical Ballot and vice versa. In case Member(s) cast their vote via both modes i.e. Physical Ballot as well as E-Voting, then voting done through E-Voting shall prevail and Physical Voting of that Member shall be treated as invalid, notwithstanding whichever option is exercised first.

The result of the Postal Ballot shall be declared by the Chairman or any other person duly authorized in that behalf on or before October 6, 2026 at the Registered Office of the Company. The results along with the Scrutinizer's Report shall be placed on the website of the Company viz. www.vrlgroup.in and also on the website of KFin Tech viz. www.evoting.kfintech.com. The said results alongwith Scrutinizer's report shall also be placed on the notice board of the Company at its Registered Office and Corporate Office after declaration of result. The result alongwith Scrutinizer's report shall also be communicated to the Stock Exchanges viz. BSE Limited and National Stock Exchange of India Limited.

For any queries / grievances relating to E-Voting, Members are requested to contact Mr. Ganesh Patro, Deputy Vice President, KFin Technologies Limited Unit: VRL Logistics Limited, Selenium Tower B, Plot 31-32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad – 500 032, KFin's toll free No. 1800-309-4001, Email Id: evoting@kfintech.com . Any grievances relating to voting by Postal Ballot other than e-voting can be addressed to Mr. Aniruddha Phadnavis, Company Secretary and Compliance Officer at the Corporate Office address mentioned above or through e-mail at investors@vrllogistics.com, Telephone: +91 836 2257511

For **VRL LOGISTICS LIMITED**
Sd/-
ANIRUDDHA PHADNAVIS
Company Secretary and Compliance Officer

Place: Hubballi
Date: September 1, 2026

Glottis

GLOTTIS LIMITED

CIN: L63090TN2022PLC151443;
Registered Office: 1st Floor, Building No./Flat No.: NEW NO. 46 / OLD NO. 311, Thambu Chetty Street, Parrys, Chennai - 600001.
Corporate Office: New No.164, 13th Cross Street, Defence Officers Colony, Ekkattuthangal, Nandambakkam, Chennai - 600032.
Tel: +91 44 4266 8366; **Fax:** NA;
Email: info@glottislogistics.in
Website: https://www.glottislogistics.in/

NOTICE REGARDING 04th ANNUAL GENERAL MEETING TO BE HELD THROUGH VIDEO CONFERENCING (VC)/OTHER AUDIO-VISUAL MEANS (OAVM)

1. Notice is hereby given that the **04th (Fourth) Annual General Meeting ("AGM")** of the Members of the Company will be held on **Monday, September 28, 2026, at 11:00 A.M.** through VC/OAVM to transact the businesses, as set out in the Notice of AGM.
2. In compliance with applicable provisions of Companies Act, 2013 and MCA Circulars issued on this behalf, companies are allowed to hold AGM through VC, without the physical presence of Members at a common venue. In Compliance with these MCA Circulars and the relevant provisions of the Companies Act, 2013, the 04th AGM of the Company will be held through VC/OAVM. Notice of 04th AGM and the Annual Report for the Financial Year 2025-26 will be sent by electronic mode to those Members whose email IDs are registered with the Company/Depositories. A letter providing the web-link for accessing the Annual Report will be sent to those who have not registered their email IDs with the Company/Depositories.
3. The Notice of **04th AGM** and the Annual Report for the Financial Year 2025-26 will also be available on the website of the Company at https://www.glottislogistics.in/investor-relations/investors-information and of the Stock Exchanges, BSE Limited and National Stock Exchange of India Limited at www.bseindia.com and www.nseindia.com respectively and on the website of KFin Technologies Limited ('KFinTech), the Company's Registrar and Transfer Agent ('RTA') at https://evoting.kfintech.com/
4. Members can attend and participate in the AGM through VC/OAVM facility only and their attendance shall be counted for the purpose of determining the Quorum under Section 103 of the Companies Act, 2013.
5. Remote e-Voting facility is provided to the Members to cast their votes on the Resolutions set out in the Notice of the AGM. The instructions for joining the 04th AGM and manner of participation in remote e-voting or casting vote through the e-voting system during the AGM are provided in the Notice of AGM.
6. The facility for e-voting will also be made available at the AGM and the Members attending the AGM who have not already cast their votes by remote e-voting shall be entitled to vote through e-voting at the AGM.
7. Members who have not registered their email addresses with their Depository Participants, Company and Registrar and Share Transfer Agent ("RTA"), or members holding shares in physical form, so far are requested to update their E-Mail Address in the following manner:
   a) in case the shares are held by them in Electronic / Demat form by contacting their respective Depository Participants, and
   b) in case of Physical Holding either with the Registrar and Share Transfer Agent ("RTA") by sending an E-mail to einward.ris@kfintech.com or with the Company by sending an E-Mail to info@glottislogistics.in by quoting the Folio Number, Name of Shareholder, scanned copy of the Share Certificate (front and back), PAN (self-attested scanned copy of PAN Card), AADHAAR (self-attested scanned copy of Aadhaar Card).
8. Members are requested to carefully read the notice of AGM and the instructions for joining and voting. Members may also refer to the Frequently Asked Question ("FAQs") and e-Voting Manual available at www.evotingindia.com, under help section or write an email to einward.ris@kfintech.com. Any queries may please be mailed to info@glottislogistics.in

By Order of the Board of Directors
For Glottis Limited
SD/-
Nibedita Panda
Company Secretary and Compliance officer
M. No: A68844

Place: Chennai
Date: 02nd September 2026

క్రిటికల్ మినరల్స్ పరిశోధనలో 'త్రిముఖ' భాగస్వామ్యం

- మోనాష్, ఐఐటీ హైదరాబాద్, సింగరేణి సంయుక్తంగా ముందడుగు: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): భారత్ పునరుత్పాదక ఇంధన రంగంలో విస్తరిస్తున్న తరుణంలో క్రిటికల్ మినరల్స్‌కు ప్రాధాన్యం పెరుగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ వీటికి వినియోగదారుగా మాత్రమే ఉండకూడదని, మొత్తం ప్రక్రియలో కీలక భాగస్వామిగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రిటికల్ మినరల్స్, ఖనిజాన్వేషణ, అధునాతన ఖనిజ సాంకేతికతల రంగాల్లో దీర్ఘకాలిక పరిశోధన, సంస్థాగత భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. దీనిపై మంగళవారం ప్రజాభవన్‌లో భట్టి.. మోనాష్ యూనివర్సిటీ డీన్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మోనాష్ యూనివర్సిటీ, ఐఐటీ హైదరాబాద్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో పరిశోధనను వేగవంతం చేయడంపై చర్చించారు. ఈ భాగస్వామ్యానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను త్వరగా రూపొందించాలని అధికారులను కోరారు. ఐఐటీ హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేసి అధునాతన పరిశోధన, సాంకేతిక అభివృద్ధికి వేదికగా మలచాలని భట్టి చెప్పారు.

22ఏపై వాస్తవాలు అసెంబ్లీలో చెబుతాం: పొంగులేటి

హైదరాబాద్, సెప్టెంబరు1(ఆంధ్రజ్యోతి): 22ఏ వివాదంపై అసెంబీ వేదికగానే వాస్తవాలను ప్రజల ముందు పెడతామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్ని ఎకరాలు నిషేధిత జాబితాలో ఉండేవి.. తమ ప్రభుత్వం వచ్చాక ఎంత విస్తీర్ణం ఉందనే వివరాలను సభ ముందు ఉంచుతామని అన్నారు. నిషేధిత జాబితా ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోర్టు ఆదేశించడంతోనే కొత్త జాబితాలను సిద్ధం చేశామని వివరించారు. రాష్ట్రంలో 1.24 కోట్ల ఎకరాలు ఈ జాబితాలో ఉన్నాయంటూ ప్రతిపక్షాలు కావాలనే బురద జల్లుతున్నాయని.. అందులో సగం అటవీ, దేవాదాయ, ప్రభుత్వ భూములే ఉన్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకున్నామన్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో రెవెన్యూ సమీక్షలు పూర్తి చేశామని.. 22ఏతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నామని తెలిపారు. రీ సర్వే కోసం నియమించిన లైసెన్స్ సర్వేయర్లు, ప్రతిపక్షాల మాటలు విని పూర్తి స్థాయి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. 10వ తేదీ వరకు చూస్తామని.. మాట వినకపోతే ఇచ్చిన లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు డిమాండ్ పెరిగిందని, ఈ విషయంలో ప్రజా ప్రతినిధుల నుంచి తీవ్ర ఒత్తిడి వస్తోందని మంత్రి తెలిపారు. అయితే, ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ.. నిజమైన అర్హులకే ఇళ్లను కేటాయిస్తామని తేల్చి చెప్పారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధుల విడుదల

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని పరిషత్ ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్ డిప్యూటీ సీఎం భట్టిని కోరారు. మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి డిప్యూటీ సీఎంను ఆయన కలిశారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం.. పెండింగ్‌లో ఉన్న రూ.6కోట్లతో పాటు, ఇప్పటికే అనుమతిపొందిన రూ.25 కోట్లను కూడా వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారని పరిషత్ ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణ సమాజం తరపున సీఎం రేవంత్‌కు, డిప్యూటీ సీఎం భట్టికి, మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

నర్సు కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా

- బాధిత కుటుంబానికి మంత్రి సీతక్క హామీ
- తక్షణ సాయంగా 2.30లక్షలు అందజేత

కొత్తగూడెం/ములకలపల్లి, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో హత్యాచారానికి గురైన ప్రైమ్‌కేర్ ఆసుపత్రి నర్సు కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు డబుల్ బెడ్‌రూం ఇల్లు, ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని మంత్రి ధనసరి సీతక్క హామీ ఇచ్చారు. ఆమె కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. తక్షణ సాయం కింద మహిళా, స్త్రీ సంక్షేమ శాఖ ద్వారా రూ.లక్ష, ఐటీడీఏ నుంచి రూ. 30వేలు అందించారు.

రాజీనామాకే మొగ్గు!

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన నివేదికలు, మంత్రుల శాఖల వారీ పనితీరు రిపోర్టును ముఖ్యమంత్రి అధిష్ఠానానికి అందజేసినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కాగా, సురేఖ అంశంలో అధిష్ఠానం తీసుకోబోయే నిర్ణయానికి తాను కట్టుబటి ఉంటానని కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ రెడ్డి తెలిపినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం ఆయన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌లతో భేటీ కానున్నారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ చర్యలతో పాటుగా ఇతర అంశాలపైనా వారి అభిప్రాయాలను కేసీ వేణుగోపాల్ తీసుకోనున్నారు. అలాగే ఢిల్లీలో వైఎస్ఆర్ అవార్డు ప్రదానం కార్యక్రమంలో పాల్గొనేందుకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబులు బుధవారం ఉదయం ఢిల్లీకి వస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోనూ కేసీ వేణుగోపాల్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేసీ వేణుగోపాల్ సంప్రదింపుల ప్రక్రియ పూర్తయితే గానీ కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై అధిష్ఠానం ఏం నిర్ణయం తీసుకుంటుందన్నది స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

కొండా సురేఖకు పిలుపు!

అధిష్ఠానం పిలుపు మేరకు మంత్రి కొండా సురేఖా మంగళవారం ఢిల్లీకి వచ్చారు. ఢిల్లీలో ఆమె కేసీ వేణుగోపాల్‌తో పాటుగా అధిష్ఠానం పెద్దలనూ కలవనున్నట్లు చెబుతున్నారు. కేసీ వేణుగోపాల్ సంప్రదింపుల అనంతరం రాజీనామా చేయించాలన్న నిర్ణయాకి వస్తే భవిష్యత్తు గురించి పార్టీ పెద్దలతో భరోసా ఇప్పించేందుకే ఢిల్లీకి పిలిపించినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ ప్రక్రియను ముగించేందుకే అధిష్ఠానం సంప్రదింపులను చేపట్టిందని చెబుతున్నారు.

పునర్ వ్యవస్థీకరణపై అస్పష్టత!

సీఎం రేవంత్‌రెడ్డి సహా పార్టీ ముఖ్య నాయకులంతా ఢిల్లీకి చేరుకోవడంతో కొండా సురేఖపై చర్యలు తీసుకోవడంలో భాగంగా మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణనూ చేపట్టవచ్చునన్న ప్రచారం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో నడుస్తోంది. దీంతో ఆశావహులు ఢిల్లీకి పెద్ద ఎత్తున క్యూ కట్టారు. అధిష్ఠానం పెద్దల వద్ద తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే కొండా సురేఖ అంశాన్ని, పునర్ వ్యవస్థీకరణను అధిష్ఠానం వేర్వేరుగా చూస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో పునర్ వ్యవస్థీకరణను ఇప్పుడే చేపడుతుందా? లేదా అన్నది స్పష్టత లేదు. సంప్రదింపుల ప్రక్రియ ముగిస్తేనే గానీ దీనిపైన స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఖర్గేతో స్పీకర్ భేటీ

కాగా, పార్లమెంట్ కమిటీ సమావేశం నిమిత్తం ఢిల్లీ వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గేతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని స్పీకర్ ఈ సందర్భంగా కోరినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం ఢిల్లీ వచ్చారు. బుధవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో స్వామినాథన్ ఫౌండేషన్ నిర్వహించే వైఎస్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొనేందుకే పలువురు మంత్రులు వస్తున్నారు.

కొండా సురేఖ అంశంపై ఎటువంటి ఆదేశాలు లేవు

- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- మహబూబాబాద్‌లో స్మార్ట్ కార్డుల పంపిణీ ఫ్లెక్సీలో కనిపించని సురేఖ ఫొటో

కొత్తగూడ, సెప్టెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): మంత్రి కొండా సురేఖ అంశంపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుంచి ఎటువంటి ఆదేశాలు అందలేదని పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మంత్రి సురేఖ ఫొటో కనిపించలేదు. దీనిపై సీతక్క స్పందిస్తూ.. కార్యక్రమానికి ఏ శాఖ మంత్రి వస్తే వారి ఫొటోనే ఉంటుందని, సోమవారం మహబూబాబాద్ జిల్లాలో జరిగిన సమావేశాల్లోని కొన్ని ఫ్లెక్సీల్లో తన ఫొటో కూడా లేదని పేర్కొన్నారు. స్థానిక నాయకుల లోపంతో అలా జరిగి ఉండవచ్చని వివరించారు.

అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందే

క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గా తన నివేదికను అందజేశానని, ఇక అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని ఎంపీ మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో హైకమాండ్ నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన పలు అంశాలపై సమగ్రంగా పరిశీలించి ఇప్పటికే నివేదిక ఇచ్చానని, పార్టీ అంతర్గత నివేదికలోని సున్నితమైన అంశాలను బహిరంగంగా మీడియా ముందుకు వెల్లడించలేనని తెలిపారు. పార్టీలో క్రమశిక్షణే ప్రాథమిక సూత్రమని, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు.

కొత్త మార్గదర్శకాల ప్రకారమే.. నిమ్స్‌లో ఈహెచ్ఎస్ వైద్యసేవలు

- వెల్‌నెస్ సెంటర్ల ద్వారానే ఓపీ సేవలు
- ఇన్‌పేషెంట్, సర్జరీ సేవలు యథాతథం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కొత్త ఉద్యోగుల భద్రత పథకంలో భాగంగా ఇక నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు.. ఆయా జిల్లాల్లో నిమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లలో ముందుగా ఓపీ సేవలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నగదు రహితంగా అందించనున్నారు. అక్కడి వైద్యులు సిఫార్సు (రెఫర్) చేస్తేనే, నిమ్స్‌లో నగదురహిత ఓపీ వైద్యం అందుతుందని ఆస్పత్రి పరిపాలన విభాగం స్పష్టం చేసింది. కొత్త ఉద్యోగుల భద్రత పథకంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ప్రస్తుత నిబంధన ప్రకారం, ఉద్యోగులు వెల్‌నెస్ సెంటర్‌కు వెళ్లకుండా నేరుగా పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రికి వస్తే సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ నిబంధనల (సీజీహెచ్ఎస్) ప్రకారం చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, వెల్‌నెస్ సెంటర్ల నిబంధన ఓపీ, ఇన్వెస్టిగేషన్ పరీక్షలకే వర్తిస్తుంది. అడ్మిషన్ అవసరమయ్యే ఇన్‌పేషెంట్ చికిత్సలు, అత్యవసర సర్జరీలకు ఎలాంటి మార్పులు లేవు. నేరుగా వచ్చినవారికి కూడా నగదురహితంగానే ఐపీ సేవలు అందించనున్నారు. అంతకుముందున్న విధానంలో, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ లబ్ధిదారులకు నిమ్స్‌లోనే ఓపీ సేవలు, డాక్టర్ కన్సల్టేషన్, అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారు. మరోవైపు, జర్నలిస్టు హెల్త్ స్కీమ్ (జేహెచ్ఎస్) లబ్ధిదారులకు పాతవిధానంలోనే ఓపీ, ఐపీ ఉచిత వైద్య సేవలు యథాతథంగా అందుతాయని అధికారులు తెలిపారు. నిమ్స్‌లో ఈహెచ్ఎస్ కౌంటర్లు ఎత్తివేశారనే వార్తలు అబద్ధమని, లబ్ధిదారులు ఎలాంటి అపోహలు నమ్మకుండా అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

వాన్‌పిక్ కేసులో

నిమ్మగడ్డ ప్రసాద్‌కు చుక్కెదురు

సుప్రీంకోర్టులో యూఏఈ కంపెనీ 'రస్ అల్‌ఖైమా'కు ఊరట

- మరో రూ.200 కోట్లు డిపాజిట్ చేయమన్న 'సుప్రీం'
- కుటుంబ ఆస్తులపై స్థానిక కోర్టులదే తుది నిర్ణయం

న్యూఢిల్లీ: వాడరేవు అండ్ నిజాంపట్నం పారిశ్రామిక కారిడార్ (వాన్‌పిక్) కేసులో ప్రముఖ పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్‌కు మరోసారి చుక్కెదురైంది. ఈ కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. యూఏఈ కేంద్రంగా పనిచేసే రస్ అల్ ఖైమా ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (రాకియా) పేరు మీద మరో రూ.200 కోట్లను అదనపు సెక్యూరిటీ డిపాజిట్‌గా జమచేయాలని సుప్రీంకోర్టు.. నిమ్మగడ్డ ప్రసాద్, మరో నాలుగు సంస్థలను ఆదేశించింది. ఈ మొత్తాన్ని రెండు వారాల్లోగా తన రిజిస్ట్రీ వద్ద జమ చేయాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. నిమ్మగడ్డ ప్రసాద్,మరో నాలుగు సంస్థలు రాకియా సంస్థకు రూ.950 కోట్లు చెల్లించాలని యూఏఈ కోర్టు ఇచ్చిన తీర్పు అమలులో భాగంగా సుప్రీంకోర్టు ఈ విషయం స్పష్టం చేసింది.

ఇదీ కేసు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జమానాలో వాన్‌పిక్ ప్రాజెక్టు మొగ్గ తొడిగింది. నిమ్మగడ్డ ప్రసాద్ నేతృత్వంలోని మ్యాట్రిక్స్ ఎక్స్‌పోర్ట్స్ 49 శాతం, రాకియా 51 శాతం వాటాతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఇందుకోసం అప్పటి గుంటూరు, ప్రకాశం జిల్లాల తీరప్రాంతంలో దాదాపు 13,221 ఎకరాలు సేకరించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.16,000 కోట్ల నుంచి రూ.17,000 కోట్ల పెట్టుబడులతో నౌకాశ్రయం, పెద్ద పారిశ్రామిక సముదాయం ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ భూసేకరణపై అప్పట్లోనే తీవ్ర విమర్శలు వచ్చాయి.

వైఎస్ మరణంతో తలకిందులు..

వైఎస్ ఆకస్మిక మరణం తర్వాత వాన్‌పిక్ ప్రాజెక్టు భూసేకరణ లొసుగులన్నీ బయటపడ్డాయి. దాంతో ఈ కేసులో జగన్‌తో అంటకాగిన నిమ్మగడ్డ ప్రసాద్‌కు కొన్నాళ్ల పాటు జైలు జీవితం తప్పలేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే యూఏఈ కంపెనీ రాకియా ఈ ప్రాజెక్టు కోసం తాము పెట్టిన పెట్టుబడులను దుర్వినియోగం చేశారని ఆ దేశంలోని కోర్టులను ఆశ్రయించి రూ.950 కోట్లకు డిక్రీ తెచ్చుకుంది. ఈ ఆదేశాలను అమలు చేయాలని భారత సుప్రీంకోర్టునీ ఆశ్రయించింది. కేసును విచారించిన సుప్రీంకోర్టు ఇంతకు ముందే రూ.212 కోట్లు డిపాజిట్ చేయాలని నిమ్మగడ్డ ప్రసాద్‌ను ఆదేశించింది. ఇప్పుడు దానికి అదనంగా మరో రూ.200 కోట్లు డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఈ కేసులో నిమ్మగడ్డ ప్రసాద్ కుటుంబ సభ్యుల నిర్వహణలోని సంస్థల ఆస్తుల జప్తుపై నిర్ణయం తీసుకునే పూర్తి స్వేచ్ఛను హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా కోర్టులకు కట్టబెడుతున్నట్టు సుప్రీంకోర్టు కట్టబెట్టింది.

కొత్తగా 1500 కండక్టర్ పోస్టుల భర్తీ

విశ్రాంత కార్మికుల బెనిఫిట్స్ త్వరలో చెల్లింపు: మంత్రి పొన్నం

హైదరాబాద్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): టీజీఆర్టీసీలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని, కొత్తగా 1500 కండక్టర్ పోస్టులు భర్తీ చేయనున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో సర్వీసు నుంచి తొలగించిన సుమారు 244 మంది ఉద్యోగులను ప్రత్యేక కమిటీ పరిశీలన అనంతరం తిరిగి విధుల్లోకి తీసుకున్నామని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకునేందుకు బ్రెడ్ విన్నర్స్ స్కీమ్ కింద 1424 కారుణ్య నియామకాలు చేపట్టి బాధిత కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించామని చెప్పారు. విశ్రాంత కార్మికులకు బెనిఫిట్స్ బకాయిల్ని త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ, రవాణా శాఖలు సాధించిన విజయాలపై మీడియా సమావేశంలో మంత్రి పొన్నం వివరాలు వెల్లడించారు. సంస్థను నష్టాల నుంచి లాభాల బాట పట్టించడంతోపాటు ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మరింత సులభతరం చేసేందుకు విప్లవాత్మక మార్పులు తెచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇప్పటివరకు 347.36 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం వినియోగించుకున్నారని చెప్పారు. 2932 కొత్త బస్సులను కొనుగోలు చేశామని, ప్రస్తుతం రాష్ట్రంలో 1024 ఎలక్ట్రిక్ బస్సులు విజయవంతంగా నడుస్తున్నాయని, హైదరాబాద్‌లో త్వరలో మరో 2200 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయని చెప్పారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. వారం రోజుల్లో సమావేశం నిర్వహించి దీనిపై నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. బైక్ ట్యాక్సీలకు పసుపు(ఎల్లో) నెంబరు ప్లేట్లు ఏర్పాటు చేసే అంశంపై కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు రిజిస్ట్రేషన్ ఫీజు, మోటార్ వెహికల్ ట్యాక్స్‌లో మినహాయింపులు కల్పిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళలు కొట్లాడుకుంటున్నారని కొందరు తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

ఏపీలా ఇబ్బందుల్లేకుండా విలీన ప్రక్రియ

ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని మంత్రి పొన్నం తెలిపారు. ఆ పరిస్థితి తెలంగాణలో ఏర్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

5 వరకు రేషన్ బియ్యం పంపిణీ!

- గడువు పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ గడువును రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5వ తేదీ వరకు పొడిగించింది. ఎల్‌నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు గత జూలైలో ప్రభుత్వం ప్రకటించింది. ఆగస్టు 1 నుంచి ప్రారంభించి 31తో సరఫరా ప్రక్రియను ముగిస్తామని ముందే చెప్పినా.. రోజు దుకాణాల వద్ద రద్దీతోపాటు రాఖీ పండుగకు చాలా మంది సొంతూర్లకు వెళ్లడంతో తీసుకోలేకపోయారు. ఈ తరుణంలో ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సన్న బియ్యం చేరాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మరికొన్ని రోజులపాటు పంపిణీ గడువును పొడిగించింది. 5వతేదీ సాయంత్రం వరకు సరఫరా ఉంటుందని, లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పౌరసరఫరాలశాఖ అధికారులు సూచిస్తున్నారు.